**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : ఫిబ్రవరి 9, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : పోలవరం నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం పూర్తి స్థాయి పునరావాసం కేంద్రం నుండి రాబట్టాలని కోరుతూ...**

రాష్ట్ర విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తున్నామని పేర్కొన్నారు. కాబట్టి దానికయ్యే నిధులు కేంద్రమే భరించాలి. పోలవరాన్ని కేంద్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని, కేవలం నిర్మాణ పర్యవేక్షణా సౌలభ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత అప్పగించామని కేంద్ర మంత్రులు అనేక సందర్భాలలో ప్రకటించారు. కానీ ఈ నెల 8వ తేదీన రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సమాధానమిస్తూ పోలవరానికి సంబంధించి నిర్వాసితులకు 31 డిసెంబరు 2013 వరకు 1894 చట్ట ప్రకారం పునరావాస ప్యాకేజి కల్పిస్తున్నట్లు అనంతరం 2013 భూ సేకరణ చట్టప్రకారం పునరావాస పరిహారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. కానీ కేంద్ర ప్రభుత్వ బాధ్యత గురించి పేర్కొనలేదు.

వాస్తవానికి జాతీయ ప్రాజెక్టుకయ్యే ఖర్చంతా అంటే పునరావాసంతోసహా కేంద్రప్రభుత్వమే భరించాల్సి ఉంది. కేంద్రప్రభుత్వ వైఖరిని పార్లమెంటులో ప్రకటించిన నేపధ్యంలో టిడిపి ఎం.పి.లుగాని, రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించిన దాఖలా లేదు. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారానికి అవసరమైన నిధులను కేంద్రంనుండి రాబట్టాలి. నిర్వాసితులందరికీ 2013 భూసేకరణ చట్ట ప్రకారం పునరావాస పరిహారం కల్పించాలి. ప్రత్యేక ప్యాకేజికి అంగీకరించిన చంద్రబాబు ప్రభుత్వం పోలవరం నిర్వాసితుల పునరావాస ప్యాకేజి కేంద్రం నుండి సాధించాలి. ప్రాజెక్టు కడుతున్నా నిర్వాసితుల అంశం పెండింగ్‌లో ఉంచడం ముంపు ప్రాంత ప్రజల్ని ఆందోళనకు గురి చేస్తోంది. కనుక కేంద్రం నుండి నిర్వాసితులకు పరిహారానికి అవసరమైన నిధుల సాధన కోసం పూనుకోవాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి